రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం

మార్చి 02, 2014

# లక్నో లో మోడీ గారు

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

లక్నోలో నరేంద్ర మోడీ గారి మహాసభకి అనూహ్యామైన స్పందన లభించినది. ఢిల్లీకి ఉత్తర ప్రదేశ్ ద్వారనే వెళ్ళాలి. లోక్ సభకు అత్యధికముగా 80 మంది సభ్యులను పంపించే రాష్ట్రము ఇదే. 1990లలో బిజెపి ఆధిక్యత సాధించినప్పుడు ఉత్తరప్రదేశ్ ముఖ్యపాత్ర పోషించినది. 1991లో జరిగిన జనరల్ ఎలక్షన్లలో 85 స్థానాలకు గాను బి.జే.పీ. 52 స్థానాలలో విజయం సాధించినది. 1996లో ఈ సంఖ్యా 58 (+2 మిత్ర పక్షాలు) పెరిగినది. 1998లో 50 స్థానాలు సాధించినది. అప్పటినుంచి బి.జే.పీ. యొక్క బలము తగ్గుతూ వచ్చినది. 1999లో బిజెపికి 29 స్థానాలు మాత్రమే లభించాయి. 2004 మరయు 2009లలో ఆ సంఖ్య పదికి చేరినది. ఢిల్లీలో ప్రభుత్వం స్థాపించాలి అంటే బిజెపికి 1990లలో ఉన్నప్పటి బలాన్ని పుంజుకోవాలి. ఇది సాధ్యమేనా?

ఉత్తర ప్రదేశ్ లో ఎన్నికల సమరం ముఖ్యముగా బిజెపి, ఎస్.పి. మరియు బి.ఎస్.పీ.ల మధ్యనే ఉంటుంది. 2009లో కాంగ్రెస్ 22 స్థానాలు సాధించి ఆశ్చర్యపరిచినది. ప్రస్తుతం ఆ సంఖ్య తగ్గుతున్నట్లు సంకేతాలు ఉన్నాయి. ఆమ్ ఆద్మీ పార్టీ వార్తలలోకి వచ్చి ప్రజలను ఆకర్షిస్తుంది. ఉత్తర ప్రదేశ్ ఎన్నికలలో ఈ పార్టీకి అంత ప్రభావము ఉంటుందని అనుకోవడము లేదు.

బి.ఎస్.పి. మరయు ఎస్.పీ. ల ప్రభుత్వ నిర్వహణ ప్రశ్నార్ధకమే. సమాజ్ వాది యొక్క ప్రభుత్వ నిర్వహణ దారుణము. ఈ పార్టీ అధికారములో ఉన్నపుడు శాంతి భద్రతలు క్షీణించినవి. సామాజిక మరయు మతతత్వ కల్లోలాలు పెరిగినవి. ఉత్తర ప్రదేశ్ చాలా మతకల్లోలాలను చూసినది. బి.ఎస్.పి.కి దోపిడీచేసే పార్టీ అనే రికార్డ్ ఉంది. గత పది ఏడ్లలో యు.పి.ఎ. ని అధికారములో ఉంచడానికి ఈ రొండు పార్టీలే కారణము. పరస్పర లబ్ది

కోసమే ఈ రెండు పార్టీలు సహకరించాయి. వారి మద్దతుకు బహుమతిగా ఈ రెండు పార్టీల నేతలపై సి.బి.ఐ. పెట్టిన అవినీతి కేసులపై నయాన సి.బి.ఐ.ని అనుకూలంగా మలుచుకోవడం.

ఉత్తర ప్రదేశ్ ప్రజల ఆలోచనలో చాలా మార్పు వచ్చింది. కులాల ప్రాముఖ్యత వేనుకంజ వేసింది. ఇటువంటి సామాజిక విబేధాల ప్రభావం కొంత వరకు తగ్గుతుందేగాని అవి పూర్తిగా కనబడకుండా పోవు. రాష్ట్రంలో నరేంద్ర మోడీగారు ప్రసంగించిన ఎనిమిది మహాసభలకు అనూహ్యమైన ప్రజాదరణ లంభించింది. ఉత్తర ప్రదేశ్ లో ఇప్పుడు ఉన్న పెద్ద సమస్య దుష్పరిపాలన. అభివృద్ధి సాధక రాజకీయాలకు యు.పి. లో ప్రాబల్యం పెరిగింది. ఉత్తర ప్రదేశ్ ఉపరితల రాజకీయాల్లో సంపూర్ణమార్పు వచ్చింది. ఈ రోజు మోడీగారు తన ప్రసంగాన్ని ప్రసూన్ జోషి గారి పద్యంతో ముగించినపుడు నాకు 1977నాటి సార్వత్రిక ఎన్నికలు గుర్తుకొచ్చాయి, అప్పుడు ప్రసంగాలు దినకర్ గారి ప్రసిద్ధిగాంచిన – "సింహాసనం ఖాళీ చేయండి, జనం వస్తున్నారు" – అన్న మాటలతో ముగిసేవి.

✶✶✶✶✶